# సీనియర్ పాత్రికేయుడు పెందుర్తి ప్రభాకర్‌రావు అకాల మరణం

## – నేలకొండపల్లి ప్రెస్ క్లబ్ ఘన నివాళి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 12 (మనం న్యూస్)** : నెలకొండపల్లి మండలానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలలో సుదీర్ఘకాలం జర్నలిస్టుగా పనిచేసిన పెందుర్తి ప్రభాకర్ రావు(62) ఆదివారం హైదరాబాదులో మరణించారు. ఆయన గత కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న నేలకొండపల్లి మండల ప్రెస్ క్లబ్ ప్రగాఢ సంతాపం ప్రకటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభాకర్ రావు పాత్రికేయుడుగా సుదీర్ఘ కాలం పాటు పని చేసి సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వెలికితీయడంతో పాటు వారిని అనునిత్యం చైతన్యవంతం చేయటంలో కీలక భూమిక పోషించారని కొనియాడారు. జర్నలిస్టుగా మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అంచలంచెలుగా ఎదిగి వివిధ డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నారన్నారు. ఆయన ఆకస్మిక మరణం పాత్రికేయ రంగానికి తీరని లోటు అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. నివాళులర్పించిన వారిలో నేలకొండపల్లి మండల ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) గౌరవ అధ్యక్షుడు అత్తులూరి హనుమంతరావు, గౌరవ సలహాదారుడు కొల్లి హరీష్ బాబు, అధ్యక్ష కార్యదర్శులు డేగల వెంకటేశ్వరరావు, తోళ్ళబుచ్చాలు, ఉపాధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి ఎల్లుట్ల సైదులు, కోశాధికారి బైరం ప్రసాదరావు, కార్యవర్గ సభ్యులు మేళ్లచెరువు వెంకటేశ్వర్లు, కసరబోయిన వెంకటేశ్వర్లు, కోలేటి నారాయణ, ఎన్డీకర్ణ, మామిడి వెంకన్న, కందికొండ శ్రీనివాసరావు ఉన్నారు.

# కిన్నెరసాని కాలువలో పడి వ్యక్తి మృతి



**పాల్వంచ టౌన్:ఫిబ్రవరి 12(మనంన్యూస్)** :గాజులగూడెం కిన్నెరసాని కాలువలో 32 సంవత్సరాల యువకుడు ప్రమాదవశాత్తు కాలువలో జారిపడి మృతి చెందిన సంఘటన పాల్వంచ మండల పరిధిలోని గాజుల గూడెంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే వేములపల్లి మురళీకృష్ణ తండ్రి వెంకట సుబ్బారావు పాల్వంచ పట్టణంలోని ఘట్టాయిగూడెం కు చెందిన యువకుడు ప్రైవేట్ వెల్డర్ గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు ఆదివారం సుమారు నాలుగు గంటల సమయంతో స్నేహితులతో కలిసి స్నానం చేయటం కోసం గాజులగుడంలోని కిన్నెరసాని కాల్వకు వెళ్లారు కాలువలో స్నానం చేసే సమయంలో ప్రమాదవశాత్తు కాలుజారి లోతులోకి వెళ్లి మృతి చెందాడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.స్నేహితులు,స్థానికులు తెలిపిన వివరాల మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు



# భారతీయ సినిమా ఆరవ వేదం

(మొదటి పేజీ తరువాయి)

త్రెంచటానికి ఆయన చేసిన ప్రయత్నం గొప్ప సంస్కరణవాదిగా ఆయనను నిలబెట్టాయని శ్లాఘించారు. మీనా నృత్యాలయం వ్యవస్థాపకురాలు కుమారి మీనా కార్యక్రమానికి స్వాగతం పలుకుతూ భర్తృహరి సుభాషితంలో చెప్పాలంటే రససిద్ధి పొందిన కళాతపస్వికి మరణం లేదని, తనను చిన్నతనంలో ఒడిలో తీసుకుని ఎత్తుకుని ముద్దాడిన క్షణాలు ఈ రోజుకీ తన మనస్సులో సజీవంగా కదులుతున్నాయన్నారు. తమ స్థాయిలో కార్యక్రమాన్ని నిర్వహించి వారిని సత్కరించకోవాలన్న ఆకాంక్ష నెరవేర్చుకోలేక పోయామన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణ ద్వారా ఆ మహనీయునికి స్మృత్యంజలి ఘటించే అవకాశం తన గురువు అట్లూరి.వెంకటరమణ ప్రోత్సాహంతో నెరవేరటం సంతోషం కలిగిస్తోందన్నారు. ప్రముఖ నాట్య కళాకారిణి గౌతమి మాట్లాడుతూ తెలుగు భాషలోని మాధుర్యం,లలిత కళలకు బాసటగా నిలిచిన కీర్తనలు,పదాలు,పాటలు అన్నమయ్య,క్షేత్రయ్య,రామదాసుల నుండి ఉద్భవించాయని వాటిని తన సినిమాలకు వాహకంగా చేసిన విశ్వనాథ్ భారతీయ సినిమా గొప్ప ఆస్తి అన్నారు.ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షులు నాగబత్తిని రవి విశ్వనాథ్ అనే కాంతిపుంజం తెలుగు సినిమా దిశ దశ మార్చిందని,ఆ వెలుగును నేటి తరానికి పరిచయం చేసే బాధ్యతను తీసుకున్న మీనా నృత్యాలయం ధన్యురాలని అన్నారు. ఖమ్మం కళాపరిషత్ కార్యదర్శి వేల్పుల విజేత మాట్లాడుతూ విశ్వనాథ్ సినిమా మానవుల అంతర్వేదనను, జీవితాన్ని పరిపుష్టం చేసుకోవటానికి కళల ఆవశ్యకత తెలుపుతాయన్నారు. నంది అవార్డు గ్రహీత నాటక రచయిత దేవేంద్ర ప్రతి సన్నివేశాన్ని తనదైన భావజాలంతో తెరకెక్కించి రక్తి కట్టించటంలో విశ్వనాథ్ శైలి మరెవ్వరు అందుకోలేనిదని అన్నారు. ముఖ్యంగా సంభాషణల రచన ఆయన సినిమాలకు ఆయువు పట్టు అన్నారు. ఈ కార్యక్రమంలో నెలనెలా వెన్నెల కార్యదర్శి సుబ్రహ్మణ్యకుమార్, మీనా నృత్యాలయం విద్యార్థులు,వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం మీనా నృత్యాలయ విద్యార్థుల శాస్త్రీయ నృత్యాలు అలరించాయి

# వైభవంగా గౌడ జర్నలిస్ట్‌ల ఆత్మీయ సమ్మేళనం












ఉమ్మడి ఖమ్మం జిల్లా గౌడ జర్నలిస్ట్ ల ఆత్మీయ సమావేశ కార్యక్రమమును ఖమ్మం నగరంలోని ఊట గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమమునకు ముందుగా నగరంలోని ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో నున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి, పూల మాలలు వేసి , పాలాభిషకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌడ సంఘం అధ్యక్షుడు గౌ: కత్తి నెహ్రూ గౌడ్ , ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల. సోమయ్య గౌడ్, గోపా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు మందా. రామారావ్రృట. గోపగాని.సురేందర్ గౌడ్, ఆఖిల ఓం నాయకులు కాసాని. నాగేశ్వరరావు గౌడ్ ,సీనియర్ జర్నలిస్ట్ లు ఐతగాని. జనార్ధన్ గౌడ్, పోలంపల్లి నాగేశ్వరరావు విచ్చేసి కార్యక్రమం ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్మరించుకొంటు ,ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు .జర్నలిస్ట్ లకు , గౌడ జర్నలిస్ట్ ఐక్యత పై వారి వారి సమాలోచనలు,సూచనల మేరకు, దిశా నిర్దేశానుసారం భవిష్యత్ కార్యాచరణ చేసుకొని ముందుకెళ్లాలని సూచించారు.దీనికి సహా తోటి జర్నలిస్ట్ మిత్రులందరూ సహాయసహకారాలు అందించాలని కోరారు.జిల్లా లలోని నియోజకవర్గ స్థాయిలోను, గ్రామాల్లో, మండలాల్లో సైతం సర్దార్ సర్వాయి పాపన్న విగ్రాహాలను నెలకొల్పేందుకు ముందుంటామని కమిటీ సభ్యులు ప్రమోద్ తెలిపారు.అనంతరం కమిటీ సభ్యులు మోహన్ రావు రామకృష్ణ గౌడ్, రామ్మూర్తి, గోపి ఖమ్మం ప్రెస్ క్లబ్ కోశాధికారి తదితర జర్నలిస్టు ఆత్మీయ సమావేశమునకు విచ్చేసిన ముఖ్య అతిధులకు,సహా తోటి గౌడ జర్నలిస్ట్ మిత్రులకు శాలువా, బొకే, మెమోంటోలతో సన్మానించి సత్కరించారు. త్వరలో మరోసారి సమావేశమును ఏర్పాటు చేసుకొని భవిష్యత్ కార్యాచరణ, చేయబోవు కార్యక్రమలను వివరించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ సీనియర్ రిపోర్టర్ పోలంపల్లి నాగేశ్వరరావు, హనుమంతరావు అశోక్ సాగర్ రవి , మధిర నియోజవర్గం కందిమల్ల వీరస్వామి, మరికంటి వెంకట్ , గడ్డం వెంకట్ , డెస్క్ నమస్తే తెలంగాణ నరేష్ , వైరా నియోజవర్గం వెంకట్రావు రవి సత్తుపల్లి నియోజకవర్గ మహేష్ కృష్ణ రాము, కెమెరామెన్ లు రాజు వీరన్న రామాంజనేయులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, శ్రీనివాసరావు ఉపేందర్ నాయుడు ఇల్లందు నాగేశ్వరరావు నరేష్ రాజు అశ్వరావుపేట నరసయ్య భాష కిరణ్ శ్రీనివాస్ రావు, ఉమ్మడి జిల్లా లలోని వివిధ నియోజకవర్గాల నుంచి వివిధ పత్రికలు,ఛానల్స్ ల గౌడ జర్నలిస్ట్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .

